# 2017-18 శ్రీ హేమలంబ నామ సంవత్సర మేషరాశి రాశి ఫలితాలు

**ఆదాయం: 08 రాజపూజ్యం : 04 వ్యయం : 14 అవమానం : 03**

మీ జన్మ నక్షత్రం అశ్వని 1,2,3,4 పా॥ భరణి 1,2,3,4 పా॥కృత్తిక 1వ పా॥లలో ఒకటి అయిన మీది మేషరాశి

మీ పేరులోని మొదటి అక్షరం “చూ,చే,చో,ల,లీ,లూ,లే,లో,ఆ” అను అక్షరములలో ఒకటి అయినచో మీది మేషరాశి

శ్రీ హేమలంబ నామ సంవత్సరంలో మేషరాశి వారికి సంవత్సర ప్రారంభంలో ఆశాజనకంగా కన్పించును. నెమ్మదిగా చికాకులు, సమస్యలు ఎదురగును. ధన భారం ఉండును. అవసరములకు బందుమిత్రుల సహకారం లభించును. వ్యాపార రంగంలోని వారికి చికాకులు ఉ ఒడును. వ్యవసాయ రంగంలోని వారికి నష్టములు ఎదురగును. వివాదములు కలుగు సూచన. ఈ సంవత్సరం ఉద్యోగ రంగంలోని వారికి ఆశించిన స్థానచలనం ఏర్పడును. గృహ వాతావరణంలో అసౌక్యం. యంత్ర పరిశ్రమ యజమానులకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు కలిగించును. కోర్టు వివాదములలో అతికష్టంతో విజయం లభించును. సంవత్సరాంతంలో స్త్రీ సంభందమైన వ్యయములు, పితృ వర్గం వారి వలన ఆర్థిక నష్టములు కలుగును. సొంత గృహం కొరకు ప్రయత్నాలు ఫలించును. విదేశీ ప్రయత్నాలు మిక్కిలి విఘ్నములను కలుగచేయును.

సంవత్సర ప్రారంభం నుండి 11-సెప్టెంబరు 2017 వరకూ మేషరాశి వారికి గురువు మంచి ఫలితాలు ఇవ్వడు. అనారోగ్య సమస్యలను, శారీరక పీడను, ఋణములను, శత్రుత్వములను, బాధలను కలిగించును. గురువుకి శాంతి జపములు జరుపుట మంచిది. 12-సెప్టెంబరు 2017 నుండి గురువు మేషరాశి వారికి శుభఫలితములను ఇచ్చును. ముఖ్యముగా అవివాహితులకు వివాహ సంబంధంగా శుభం. సంతాన ప్రయత్నములు చేయువారికి సంతాన ప్రాప్తి, ఆధ్యాత్మిక భావము, వేదాంత ప్రీతి.

సంవత్సర ప్రారంభం నుండి 20 జూన్-2017 శని వరకూ మేషరాశి వారికి విశేష ధనలాభములను కలిగించును. పితృ సంబంధ విషయాల్లో మాత్రం మంచి ఫలితాలను కలుగచేయడు. పితృ వర్గీయులతో విభేదాలను ఏర్పరచును. 21-జూన్ 2017 నుండి 26-అక్టోబరు-2017 వరకూ శని ఆకస్మిక ధన నష్టములను, చోర సంబంధమైన లేదా అగ్ని సంబంధమైన నష్టమును, వ్యవహారపు చిక్కులను, శారీరక పీడను, వాహన ప్రమాదములను కలిగించును. ఈ కాలంలో శనికి శాంతి జపములు జరుపుట మంచిది.

సంవత్సర ప్రారంభం నుండి 17-ఆగష్టు-2017 వరకూ రాహువు ఆర్థికంగా యోగించును. స్వల్పంగా సంతాన సంబంధ విషయాలలో విచారములు కలుగజేయును. 18-ఆగష్టు-2017 నుండి సంవత్సరాంతం వరకూ రాహువు యోగించడు.


ఆరోగ్య విషయాలలో మేషరాశి వారు జాగ్రత్త వహించాలి. సంవత్సర ప్రారంభం నుండి 17-ఆగష్టు-2017 వరకూ కేతువు యోగించును. చక్కటి ధనార్జనను ఏర్పరచును. అవినీతి పరమైన ధనదాయమును ఏర్పరచును. 18-ఆగష్టు-2017 తదుపరి సంవత్సరాంతం వరకూ మంచి ఫలితాలను ఇవ్వడు. నేత్ర సంబంధ సమస్యలను, ప్రయాణములను కలిగించును. విద్యారంగంలోనివారికి మంచి చేయును.

**ఏప్రిల్ 2017 మేషరాశి ఫలితాలు:**

ఈనెల ప్రారంభంలో మంచి అనుకూలత. ఆ తదుపరి కుటుంబంలో చికాకులు, పనులు వాయిదా, ఘర్షణలు, ధన అవసరములు పెరిగి మానసిక ఆందోళన ఏర్పడును. మొదటివారంలో ఆశించిన ధనప్రాప్తి, వాహన సౌక్యం, ద్వితీయ వారంలో గృహంలో బంధు లేదా స్నేహ వర్గ రాకపోకలు, విదేశీ నివాస ప్రయత్నములు చేయువారికి శుభం. కుటుంబంలోని పెద్దవయస్సు వారికి అనారోగ్య సమస్యలు,


All rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com



శ్రీ పి. గిరిరాజు సిద్ధాంతి
M.A., (Astrology) M.A., (Eng. Litt)



డా॥ పి. అరవింద్
M.A., (Astrology)



మాసాంతంలో వృత్తిలో అభివృద్ధి, మనోవాంఛాఫలసిద్ధి. ఈ నెలలో 6,11,15,19,23 తేదీలు మంచివికావు.

**మే 2017 మేషరాశి ఫలితాలు:**

ఈనెలలో ధనసంబంధమైన చికాకులు తొలగును. నూతన వ్యక్తుల పరిచయాలు ఏర్పడును. కష్టంతో కార్యవిజయం. విరోధుల వలన ఉద్యోగ జీవితంలో ప్రమాదం. వైరాగ్య భావన ఏర్పడగలదు. ద్వితీయ వారంలో సామాన్య ఫలితాలు తృతీయ వారంలో ఒత్తిడి తగ్గును, సుఖసంతోషాలు నెలకొనును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు/ఉద్యోగ జీవనంలో మార్పు కొరకు చేసెడి ప్రయత్నాలు సఫలము అగును. భాగస్వామ్య వ్యాపారాలు లాభించును. ఈనెలలో 5 నుండి 10వ తేదీ మధ్య వివాహ ప్రయత్నములకు శుభం.

**జూన్ 2017 మేషరాశి ఫలితాలు:**

ఈనెలలో సోదర వర్గంతో వివాదములు కలుగు సూచన. గృహంలో మార్పులు చేయుదురు. నూతన వస్తువుల అమరిక. గృహ సంతోషాలు సంపూర్ణంగా ఉండును. ప్రతీ వ్యవహారం నిదానంగా పూర్తిఅగును. చివరి వారంలో వాహన ప్రమాద సూచన. 21వ తేదీ తదుపరి చేయు ప్రయానము లందు జాగ్రత్త అవసరం. ఈనెలలో 2,7,15,18,21,25 తేదీలు మంచివికావు.

**జూలై 2017 మేషరాశి ఫలితాలు:**

ఈనెలలో గతకాలంలో చేసిన ఋణములు తీరును. తల్లిగారికి లేదా మాతృ వర్గం వారికి అనారోగ్య సూచన. ప్రథమ వారంలో ఆకస్మిక ఆర్ధిక లాభములు ఏర్పడు సూచన. మాతృవర్గం వారితో నెలకొనిన వివాదములు తొలగును. ద్వితీయ వారం సామాన్య ఫలితాలు తృతీయ వారంలో విద్యార్ధులకు అనుకూలంగా ఉండును. పరదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు లాభించును. బంధువుల రాకపోకలు ఉండగలవు. మాసాంతంలో వృత్తి జీవనంలోని వారికి పేరు ప్రఖ్యాతలు పెరుగును. సన్మానం, నివాస మార్పు కోసం చేయు ఫలితాలు ఆటంకములతో ఫలించును. స్థిరచిత్తంతో ప్రయత్నించవలెను.

**ఆగష్టు 2017 మేషరాశి ఫలితాలు:**

ఈనెలలో గృహంలో వినోదాలు, సంతోకార్యములు, మానసిక ప్రశాంతత, నూతన పరిచయాలు దీర్ఘకాలిక బంధాలకు దారితీయును. ఆదాయంలో పెరుగుదల. ద్వితీయ వారంలో వృత్తి జీవనంలోని వారికి కొద్దిపాటి చికాకులు మిత్రుల సహాయ సహకారములు సంపూర్ణం. మూడవ వారం నుండి వ్యయం అధికంగా ఉండు సూచన. భూమి లేదా స్థిరాస్తి వ్యవహారములో వివాదములు ఏర్పడు సూచన. ఈనెలలో 13,14,20,28 తేదీలు మంచివికావు.

**సెప్టెంబరు 2017 మేషరాశి ఫలితాలు:**

ఈనెలలో సంతాన సంబంధ లాభములు, సంతానప్రాప్తి. సంతానంతో చికాకులు ఏర్పడినప్పటికీ బుధ గ్రహబలం వలన తొలగును. ధనాదాయం సామాన్యం. 12వ తేదీ తదుపరి ఉద్యోగ ఉన్నతి ఏర్పడు సూచన. అందరి మన్ననలూ లభించును. ద్వితీయ వారం తదుపరి నూతన గృహ ప్రయత్నములు ఫలించును. ఆలోచనలు అధికం. ప్రేమకలాపముల వలన ఆర్థిక వ్యయం. ఈనెలలో ప్రారంభించు వ్యాపారములు విజయవంతం అగును. నాలుగవ వారం ప్రారంభంలో జీవిత భాగస్వామితో కలహం.

**అక్టోబరు 2017 మేషరాశి ఫలితాలు:**

ఈనెలలో వ్యాపార రంగంలోని వారికి అఖండ విజయం. నూతన వ్యాపారముల ద్వారా చక్కటి ధన ప్రాప్తి. సులువైన ధన సంపాదన ఏర్పడును. ఉద్యోగ జీవనంలోని వారికి మిశ్రమ ఫలితాలు. పై అధికారులతో మాట పడుదురు. శ్రమకు తగిన ఫలితం ఉండదు. పోటీదారుల వలన ఇబ్బందులు. ద్వితీయ మరియు తృతీయ వారములు సామాన్య ఫలితాలు. మాసాంతంలో ఒక ముఖ్య


All rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com

వ్యవహారం ఆటంకములను పొందును. 25,26,27 తేదీలు పెద్ద వయస్కులకు నేత్ర సంబంధ ఆరోగ్య సమస్యను ఏర్పరచు సూచన.

**నవంబరు 2017 మేషరాశి ఫలితాలు:**

ఈనెలలో కోర్టు వ్యవహారాలు, అవివాహితుల వివాహ ప్రయత్నములు అనుకూలంగా ఉండును. ధనాదాయం బాగుంటుంది. కుటుంబంలో నూతన వ్యక్తుల చేరిక. స్థానచలనముకు అనుకూలమైన కాలం. గృహ వాతావరణంలో శాంతి. వ్యాపారములు విస్తరించే అవకాశం.మాసాంతంలో ఉద్యోగ ప్రయత్నము లు లాభించును. 26,28,30 తేదీలు మంచి ఫలితాలను కలిగించును.

**డిసెంబరు 2017 మేషరాశి ఫలితాలు:**

ఈ మాసంలో ధనాదాయం బాగానే ఉండును. సంఘంలో చక్కటి పేరు ప్రఖ్యాతలు, గౌరవం పొందుతారు. నూతన ఆదాయ మార్గములు ఏర్పడును. శతృజయం. అన్ని విషయములందు లాభములు. శుభవార్తలు విందురు. ద్వితీయ వారంలో ప్రయాణములందు ఆకస్మిక నష్టం. 9 నుండి 12 వరకూ మంచిదికాదు.

**జనవరి 2018 మేషరాశి ఫలితాలు:**

ఈ మాసంలో మిశ్రమ ఫలితాలు ఏర్పడును. సంసార సంబంధంగా చికాకులు, గొడవలు, కలుగు సూచన. తోటివారితో వివాదములు. ద్వితీయ తృతీయ వారంలో ఉద్యోగ మరియు వ్యాపారములలో ధనలాభం, విజయం. శ్రమకు తగిన ఫలితం, గుర్తింపు ఏర్పడును. మాసాంతంలో ఆర్థిక పరంగా వృద్ధి. వాహన సంభందిత వ్యయం ఏర్పడును. విద్యార్థులకు మంచి కాలం కాదు. విద్యా విఘ్నములను ఏర్పరచు సూచన.

**ఫిబ్రవరి 2018 మేషరాశి ఫలితాలు:**

ఈ మాసంలో మీ ప్రమేయం లేకుండా అవమానములు, అపవాదులు ఏర్పడు సూచన. చివరకు విజయం మీదే. ధనాదాయం సామాన్యం. రాజకీయంగా పదవులు, హోదా పొందుటకు ఇది అనువైన కాలం. దూరప్రాంతంలో స్థిరత్వం కొరకు చేయు ప్రయత్నాలు ఫలించును. మాసాంతం లో పత్రికకు తగిన ప్రోత్సాహం ఉండును. ఉదర సంబంధమైన సమస్యలు భాదించగలవు. 8,10,14,17 తేదీలు మంచివికావు.

**మార్చి 2018 మేషరాశి ఫలితాలు:**

ఈ మాసంలో జీవిత భాగస్వామి మూలాన ధనప్రాప్తి ఊహించని విధంగా ధనలాభములు, వృత్తి వ్యాపారముల వలన చక్కటి ధన సంపాదన. గృహ వాతావరణంలో చికాకులు, సంఘర్షణా పూర్వక వాతావరణం. 10వ తేదీ తదుపరి నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు ఫలించును. మాసాంతంలో వృధా వ్యయం. కార్యవిఘ్నత. ప్రభుత్వ వ్యవహారములలో అననుకూలత. ఈ నెలలో 3,6,16,23,25,26 తేదీలు మంచివికావు.

శుభం


All rights reserved with www.oursubhakaryam.com

We can provide your horoscope as a "Horoscope prediction Book". It's not a computerized print out. It will be calculated & written manually along with having phone conversation with sri sidhanthi garu for doubts clarification. You can contact us for vaastu analysis reports, for match compatibility reports, personalized subha muhurtams. We can suggest & perform astrological remedial procedures in a proper way for all kind of jataka doshams. For more details mail to oursubhakaryam@yahoo.com or visit www.oursubhakaryam.com